ఘనంగా ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టిన రోజు వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చి ఎరిక్షన్ బాబుకు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఆర్ అండ్ బి బంగ్లా నుండి గజమాలతో కూటమి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భారీగా వచ్చిన కూటమి శ్రేణులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎరిక్షన్ బాబును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులని దినోత్సవ వేడుకలో పాల్గొని ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

సైబర్ మోసాలతో అప్రమత్తం

ఎస్సై జె.నాగరాజు

విశాలాంధ్ర-కొమరోలు : సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కొమరోలు ఎస్సై జె నాగరాజు తెలిపారు. పోలీసులు వీడియో కాల్స్ ద్వారా విచారణ చేయడం, వీడియో కాల్స్ ద్వారా డబ్బు, వ్యక్తిగత వివరాలు సేకరించడం జరగదని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేనేలేదని, అలాంటి కాల్స్ వచ్చినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. ప్రజలు మోసాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పలుమార్లు సూచించారని ఎస్ఐ తెలిపారు.

వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు

విశాలాంధ్ర - తర్లుపాడు : 10 తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా, 10వ తరగతి విద్యార్థులు అందరూ కూడా ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు, జరుగుతున్న విధానమును, మండల విద్యాశాఖ అధికారి - 2 అచ్యుత సుబ్బారావు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, కలుజువ్వలపాడులని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదివారం సందర్శించినట్లు ఎంఈఓ - 2 అచ్యుత సుబ్బారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆయన సందర్శన సమయంలో పిల్లలందరూ కూడా సోషల్ సబ్జెక్టు స్టడీ క్లాసు జరుగుతున్నదని తెలిపారు. పిల్లలందరికీ కూడా మధ్యాహ్న భోజనము ఏర్పాటు చేయబడినదని, ఉపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు చక్కగా స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఏ రోజుకు ఆ రోజు పరీక్షలు కూడా నిర్వహించి,వచ్చిన మార్కులను లీప్ యాప్‌లో అప్లోడ్ చేయడము జరుగుతున్నదని చెప్పారు.స్టడీ అవర్స్ మీద సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

భవనరంగ కార్మిక సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో దాదాపు 25 లక్షల భవన నిర్మాణ రంగ కార్మికులు పనిచేస్తున్నారని వారి శ్రమతో ఏర్పాటైన సంక్షేమ బోర్డును గత పాలకులు ప్రస్తుత పాలకులు మూసి వేయడం జరిగిందని దాన్ని వెంటనే పునఃప్రారంభించి అందులో ఉన్న నిధులను కార్మిక సంక్షేమ అవసరాలకు ఉపయోగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దర్శి పట్టణంలో ఆదివారం గుజ్జుల సరళ దేవి భవన్ నందు జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కల్లూరి చిన్న అంజయ్య అధ్యక్షత వహించారు. కామ్రేడ్ కొత్తకోట మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కాలరాచి కేవలం నాలుగు కోడ అమలును తీసుకురావడం వల్ల కార్మికులు అనేక హక్కులను కోల్పోవడం జరిగిందన్నారు .సంఘాలు ఏర్పాటు చేసుకోవాలన్న కష్టమయ్యే పరిస్థితికి తీసుకొచ్చిందన్నారు .వేతనాల సవరింపు ద్వారా కనీస వేతన చట్టం అమలయ్యే పరిస్థితి కనపడటం లేదన్నారు .ఈ స్థితిలో కార్మికులకు ఉద్యమాలే శరణ్య మన్నారు. దేశంలో కోట్లాది భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి సరైన దిశ దశ లేదని కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కార్మికుల హక్కులను హరించకుండా వారికి సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ సంఘాల బలోపేతంతో ఉద్యమాలు చేయడం ద్వారా కార్మికుల హక్కులను పరి రక్షించుకోవడానికి అందరూ ఐక్యంగా పోరాటానికి సిద్ధమవ్వాలన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ సభ్యులుగా కార్మికులు కొనసాగితే ఇంతకన్నా అదృష్టం మరొకటి ఉందన్నారు. కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు చేయటం ద్వారా తమ హక్కులను రక్షించు కోవాలన్నారు.భారత రాజ్యాంగం సంక్షోభంలో ఉందని రాజ్యాంగ పరిరక్షణ తప్పనిసరిగా అందరి బాధ్యతని ఆయన అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు మాట్లాడుతూ కార్మిక సంఘాలన్నీ ఏకతాటి గా ఉంటే దేశంలో కార్మిక రాజ్యం కచ్చితంగా ఏర్పడుతుందని, ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన పాలకుల నయవంచనకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి దాసరి మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ సంఘం బలపేతం చేయుటకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలని తద్వారా సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా నాయకులు పాలపర్తి మస్తాన్రావు పుల్లారావు స్థానిక ఏఐ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన నెక్స్ట్ జెన్ బాలోత్సవ్

విశాలాంధ్ర-ఒంగోలు : విద్యార్థులకు తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించ దానికి ఒక మంచి వేదిక ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఒంగోలులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రారంభమయిన బాలోత్సవములో 90కి పైగా విద్యాసంస్థలనుండి వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన సుమారు 1100 మంది విద్యార్థులు పాల్గొంటున్న బృహత్ కార్యక్రమము ప్రముఖ సంగీత విద్వాంసులు, గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డ్ గ్రహీత అయిన డా.గజల్ శ్రీనివాస్‌చే శనివారం ప్రారంభించబడింది. ఇందులో మొత్తం 27 అంశాలలో 64 పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో నిర్వహించబడినాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులతో స్కూల్‌లో చక్కని పండుగ వాతావరణం నెలకొన్నది. పాల్గొన్న ప్రతి విద్యార్థికీ కూడా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడింది. ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం విజేతలు అయిన వారందరికీ ఈ నెల పద్నాల్గవ తేదీ నిర్వహించబోయే నెక్స్ట్ జెన్ కార్నివాల్‌లో ప్రముఖులచే బహుమతి ప్రదానం చేయబడుతుంది అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమములో స్కూల్ యాజమాన్య ప్రతినిధులయిన డా.కె.మురళీధర్ రెడ్డి, కే.శ్రీకాంత్ బాబు, అరవింద, శ్రీవిద్య, ప్రిన్సిపాల్ డా.ఆర్.ఎల్.వి.రమేష్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులి వెంకట రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ పులి వెంకట రెడ్డి 26వ వర్ధంతి స్థానిక పులి వెంకట రెడ్డి పార్క్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలషులు భారత్ గ్యాస్ సిబ్బంది. పులి వెంకట రెడ్డి 1959-1962 వరకు వెలిగండ్ల సమితి ప్రెసిడెంట్‌గా 1962-1967 వరకు ఉదయగిరి 1967-1971 వరకు కనిగిరి, ఎమ్మెల్యేగా, 1971-1977 వరకు కావలి 1977-1980 వరకు ఒంగోలు, 1980-1984 వరకు ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా కేంద్రకార్మిక శాఖ మంత్రిగా తన సేవలు ప్రజలకుఅందిచారు. ఆయన సేవలకు గుర్తింపుగా కనిగిరి మున్సిపాలిటీ తన పేరు మీద పార్కును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో వారి కుటుంబ సభ్యులు పులి లక్ష్మీ, పులి శాంతి (మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్సార్సీపి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు), ఎస్‌వి. గోవర్ధన్ రెడ్డి (వైయస్సార్సీపి కనిగిరి మున్సిపల్ విభాగం అధ్యక్షులు), పులి నాగేంద్ర, షేక్ పాచ్చు, షేక్ సందాని, భారత్ గ్యాస్ సిబ్బంది నివాళులుఅర్పించారు.

విశ్వ హిందూ పరిషత్ జిల్లా సమావేశం

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక చెన్నకేశవ దేవాలయంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్సంగ ప్రముఖుడు సోమ సుబ్బారావు మాట్లాడుతూ కులాల నిర్మూలన ద్వారా హైందవుల ఐక్యత సాధ్యమవుతుందని, గడప లోపల కులం అని గడప దాటితే మనమంతా హిందువులమని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ఈదర బలరాం మాట్లాడుతూ పర ధర్మాల పట్ల జాగూరకతో వ్యవహరించాలని యువత సక్రమ మార్గంలో నడవడానికి తల్లులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లవరపు శ్రీనివాసులు, జరుగుమల్లి, సింగరాయకొండ, కొండపి, మర్రిపూడి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - పొదిలి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి కమ్యూనిటీ హాలులో 35 మంది ఫీల్డు పాస్టర్లుకు ఏబీఎం పాఠశాల కరస్పాండెంట్ జీపి జోసెఫ్ ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఫీల్డ్ కౌన్సిల్ జీసి రెవరెండ్ డాక్టర్ జి కిషోర్ కుమార్, చర్చి అధ్యక్షుడు పేరుకె జ్ఞానసుందర్రావు సిటీబిసి సంఘ కాపరి రెవరెండ్ టీ జాన్ విక్టర్ సహాయ కాపరి రెవరెండ్ డాక్టర్ జి.సురేష్ కుమార్ పొదిలి ఫీల్డుపాస్టర్లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కలికివాయ యువకులు

విశాలాంధ్ర - సింగరాయకొండ : ఎవ్వరు లేని అనాథ గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామానికి చెందిన కసుకుర్తి రామయ్యకు కలికివాయ దళిత అభివృద్ధి కమిటీ అంత్యక్రియలు జరిపి మానవత్వం చాటుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. తెలిపిన వివరాలు ప్రకారం రామయ్య వివాహం చేసుకొని కొన్ని సంవత్సరాలకే భార్య దూరమైంది అతనికి పిల్లలు లేరు, ఇల్లు లేదు చిన్న పూరిపాకలో ఉంటూ కూలి పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న అతను గత కొన్ని సంవత్సరాలనుండి తీవ్ర అనారోగ్యంతో భాధపడుతూ ఒంటరిగా ఎవ్వరు లేని అనాధగా మృతి చెందాడని తెలిపారు. జీవితం అంటుంచిక్కని మలుపులు వింత ప్రయాణం, ఏ ప్రయాణం ఎక్కడ మొదలవుతుందో ఎప్పుడు ఎలా ముగిసిపోతుందో తెలియని ప్రస్థానం అని కలికివాయ దళిత అభివృద్ధి కమిటీ సభ్యులు మానవత్వం చాటుకుని అంత్యక్రియలు నిర్వహించారు.

పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పొన్నలూరు : అధికారుల నిర్లక్ష్యమో.. లేక పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడమో తెలియదు కానీ.. మండలంలోని పలు గ్రామాలలో పట్టపగలు నిరంతరం వీధిలైట్లు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాలలో పగటివేళలో సైతం విద్యుత్ దీపాలు వెలుగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామపంచాయతీకి అదనపు భారమని తెలిసినప్పటికీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వృధా అరికట్టాల్సిన ట్రాన్స్‌కో అధికారులు కూడా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్తు వృధా అవుతుంది పంచాయతీ ఆదాయం జనాభా మేరకు ఆయా గ్రామాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రిపూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగటం లేదు దీంతో గ్రామపంచాయతీలకు వేల రూపాయల విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. ఇప్పటికైనా వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి పగలు వెలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మహబూబ్ వలిని సత్కరించిన కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర - తర్లుపాడు : కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలిని మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు శాలువాలు, పూలమాలలతో ఆదివారం తమ నివాసంలో తమను ఘనంగా సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మహబూబ్ వలి మరిన్ని పదవుల్ని అలంకరించాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. మహబూబ్ వలి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని,మైనారిటీల హక్కుల కోసం అండగా నిలుస్తారని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ వలి గతంలో మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఉత్తమంగా నిర్వహించడం వలన,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త సైదా,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి నదీమ్ జావేద్ జిల్లా మైనారిటీ చైర్మన్గా ప్రకటించడం, ఏఐసీసీ వైఎస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా బాధ్యతలు చేపట్టడం తాము అందరిని ప్రశంసింప చేసిందని అన్నారు.రానున్న రోజుల్లో ఇలాంటి అనేక ఉత్తమ పదవులు అలంకరించాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మహబూబ్ వలి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ అభివృద్ధి చెందడంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ పదవి బాధ్యతలు అప్పగించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి,రాష్ట్ర మైనార్టీ చైర్మన్ షాలీదాదా గాంధీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదాకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి పుల్లల చెరువు మండల కన్వీనర్ పోట్ల గోవింద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోట్ల గోవింద్ మాట్లాడుతూ ఎరిక్షన్ బాబు నాయకత్వంలో పార్టీ కార్యకలాపాలు మరింత బలపడుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన వ్యవహరిస్తున్నారని అన్నారు. పార్టీ బలోపేతం దిశగా ఎరిక్షన్ బాబు తీసుకుంటున్న నిర్ణయాలు తమకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిగా ఎరిక్షన్ బాబు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన ఇంకా ప్రజాసేవలో ముందుకెళ్ళి, ప్రజల మన్నాలు పొందాలని ఆకాంక్షించారు. అదే విధంగా, పార్టీ బలోపేతం దిశగా ఎరిక్షన్ బాబు తీసుకుంటున్న నిర్ణయాలు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతున్నాయని, నాయకత్వ గుణాలు, సేవాభావం పార్టీకి గొప్ప బలం అని తెలిపారు. ఈ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాలేటి గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా వెలుగొందుతున్న పీసీపల్లి మండలంలోని పెద అలవలపాడు గ్రామపంచాయతీ పరిధిలో వెంగలాపురం గ్రామ సమీపంలో కొలువైయున్న గంగమ్మతల్లిని దర్శించుకునేందుకు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మతల్లికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకుని చల్లగా చాడమ్మా అని వేడుకున్నారు. పీసీపల్లి ప్రాంతంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకునేందుకు రావడంతో సందడి తెలకొంది. మరికొందరు అమ్మవారికి చీరలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు జరిగాయి.

రావూరి స్వామి నగరిలో డ్రైనేజ కాలువలు నిర్మించాలి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని సింగరాయకొండ వెళ్లే వీధిలో రావూరి స్వామి నగరికి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆ వీధి ప్రజలు వేడుకుంటున్నారు. గృహాల నుంచి వచ్చే నీరు డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో రోడ్డుపైనే ప్రవహిస్తుండటంతో దోమల బెడద ఎక్కువైంది. దోమ కాటు వలన ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అంతే కాకుండా పాదచారులు కూడా నడవాలంటే ఎక్కడే జారి క్రిందపడతామేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టూవీలర్ వాహనాలైతే టైర్ స్లిప్ అయ్యి క్రిందపడి గాయాలైన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కావున సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పాదచారులు, వీధి ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంతంగా ముగిసిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం కేంద్రంగా ఎనిమిది కేంద్రాలలో జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు 1662 మందికి గాను 1588 మంది హాజరైనట్లు 74 మంది గైర్హాజర్ అయినట్లు ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్, డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే మెరిట్ స్కాలర్ షిప్‌ల కొరకు జరిగే ఈ జాతీయ ప్రతిభ పోటీ పరీక్షలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ఎంపిక కాబడిన విద్యార్థులకు తొమ్మిదోతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సంవత్సరానికి 24000 వంతున స్కాలర్ షిప్ ఇవ్వనున్న విషయం విధితమే.

జీబీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని ఎనుగులదిన్నెపాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఎనుగులదిన్నెపాడు సర్పంచి బలుసుపాటి లూధియా నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురానికి చెందిన జిబిఆర్ హాస్పటల్ (గజ్జల) ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ గోపు కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ బాబ్జీ పంబ పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు,కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కీళ్లకు సంబంధించిన సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతోపాటు సాధారణంగా వచ్చే జనరల్ బిపి (రక్తపోటు),షుగర్ (మధుమోహం) విషజ్వరములు వంటి సమస్యలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇచ్చామని ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ వైద్య శిబిరం మధ్యాహ్నం 2:30 వరకు కొనసాగిందనీ, ఈ శిబిరంలో పరీక్షించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామని స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఈ వైద్య శిబిరం ద్వారా దాదాపుగా 180 మందికి పైగా ఉచిత గా మందులు వైద్య సేవలు అందజేశామన్నారు. (జిబిఆర్) హాస్పిటల్ యజమానం ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు హర్షవర్ధం చేశారు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరం గుంటూరు రోడ్డులోని లారీలకుంటలో నివాసం ఉంటున్న బీహార్ వాసి షేక్ దిల్షాద్ అనారోగ్యం బారినపడి రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు. రోజూ కూలికి వెళ్తే గాని పూట గడవని నిరుపేద దిల్షాద్ అనారోగ్యంతో రిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూ ఉండడంతో ఇంట్లో గడవడం కూడా కష్టంగా ఉందని తెలుసుకున్న ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు స్పందించి దిల్షాద్ భార్య ఆయేషాకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను, దుప్పట్లు, బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు నిరుపేదలకు నిస్వార్థంగా చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోలుకుంటున్న దిల్షాద్ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ వలి మాట్లాడుతూ లారీల కుంటలో నివాసం ఉంటున్న వలస కూలీ బీహార్ వాసి దిల్షాద్ అనారోగ్యం బారినపడటంతో కుటుంబ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా చూసి వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను, బట్టలను సంఘ సభ్యుల సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. దిల్షాద్ కోలుకునేంత వరకు దాతల సహకారంతో వారికి అవసరమైన సహాయం.. సహకారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఫారుక్, కార్యదర్శి అయూబ్, ఒంగోలు టౌన్ అధ్యక్షులు బాజీ, కోశాధికారి గౌస్ బాషా, మండల వైస్ ప్రెసిడెంట్ రఫీ, సొసైటీ దాత వహీద్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ డ్రైనేజీ కాలువ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీలో డ్రైనేజీల సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించటమే ముఖ్య లక్ష్యంగా తీసుకొని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నిధులు సమకూర్చుటకు సిద్ధంగా ఉన్నామని వాటిని వినియోగించుకోవాలన్న ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని 5వ వార్డులో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు ఆదివారం చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు ఫిరోజ్ కలిసి శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో 34 లక్షల నిధులతో డ్రైనేజీ కాలువలు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కృషితో మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నట్లు వారు తెలిపారు.డ్రైనేజీ కాలువలు నిర్మాణ పనులను పొందిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ మండల అధ్యక్షుడు బేరి పుల్లారెడ్డి, హెచ్ఎం పాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఏనుగు శ్రీనివాసరెడ్డి, గోనుగుంట పవన్ కుమార్, నంబుల వెంకటేశ్వర్లు, సద్గురు, మోహన మురళి, పాతూరు నాగ, ఏఈ, కాంట్రాక్టర్ శంషుర్ పాల్గొన్నారు.

గ్రానైట్ వ్యర్థాల డంపింగ్‌తో రైతులకు ఇక్కట్లు

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- గ్రీవెన్స్ సెల్, ప్రజాదర్బార్‌లో ఇచ్చిన అర్జీలు బుట్ట దాఖలు
- బీడులుగా మారిన పక్క భూములు
- పొలాలకు పోయే దారి కూడా స్వాహా

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం శంకవరం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిగా వెబ్ ల్యాండ్‌లో చూపిస్తున్న సర్వే నెంబర్ 154తో పాటు ఈ సర్వే నంబర్ పక్కనున్న 138 సర్వే నంబర్ అసైన్మెంట్ భూమిలో కలుపుతూ ఈ రెండు నెంబర్లలో గ్రానైట్ వ్యర్థాల ను డంపింగ్‌తో కలిసిపోయింది. కుంచించుకుని పోవటమే కాకుండా ఈ రెండు నెంబర్లుకు పడమర వైపు ఉన్న పొలాలకు దారి లేకపోవడంతో ఆ పొలాలు బీడులుగా మారాయి. 154 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి నుండి పడమర వైపు పొలాలకు డంపింగ్ రాళ్లు అడ్డు ఉండడంతో పై పొలాలు బీడులుగా మారటానికి ముఖ్య కారణం. సర్వేనెంబర్ 138 అసైన్మెంట్ పొలము కొనుగోలు చేసి డంపింగ్ చేయడమే కాకుండా పక్కనున్న సర్వే నంబర్154 ప్రభుత్వ భూమిలో కలిపి డంపింగ్ వేయడంతో పడమర పొలాలకు దారులు లేక బీడులుగా మార్చుకున్నామని అక్కడున్న రైతులు వాపోతున్నారు. గ్రీవెన్స్ ప్రజాదర్బార్లలో రైతులు ఎన్ని అర్జీలు ఇచ్చిన అవి బుట్ట దాఖలు అయ్యాయి తప్ప. డంపింగ్ తొలగించాక పోవడంతో రైతులు దారులు లేక ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పంటలు వేసే పక్కన అసైన్మెంట్ పొలాలలో డంపింగ్ చేసుకోవడానికి అనుమతి లభించినప్పుడు, దారులు లేక బీడులుగా మార్చుకున్న రైతుల ఆవేదన మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిందని రైతులు వాపోతున్నారు. ఈ సర్వే నెంబర్లలో ప్రతిరోజు కొన్ని టిప్పర్లు వ్యర్థాలను డంపింగ్ చేయడంతో దుమ్ము ధూళి దెబ్బకు పంటలు వేసుకునే పరిస్థితి లేదని రైతుల ఆవేదన చెందుతూ గ్రానైట్ వ్యాపారి ఆర్థిక అంగ బలం రాజకీయ బలంతో అధికారులను ఆ భూముల వైపు ఇచ్చిన అర్జీలకు ఎంక్వయిరీ రాకుండ చేయటంతో రైతులు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. బీడు భూములుగా మారటానికి సర్వేనెంబర్ 154 ప్రభుత్వ భూమి లో నుండి దారి ఇవ్వకపోవడం వలన ఇలాంటి పరిస్థితి కలిగిందని రైతులు తెలుపుతూ ఇప్పటికైనా అధికారులు (ప్రభుత్వ భూమిలో సర్వే నంబర్154)ఉన్న డంపింగ్ తొలగించి పడమర వైపు పొలాలకు దారి కల్పించాలని రైతులు కోరుతున్నారు.

'శ్రీ షిర్డీ సాయి మహాసమాధి' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి స్వగృహం నందు గురు మాతాజీ ఆధ్వర్యంలో ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముక్కు కాశిరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు, హోమము నిర్వహించారు. బాబా పారాయణం చేసిన ప్రతిభక్తులు హోమం ద్రవ్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమం అనంతరం హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ విజయ కిషోర్ గారిచే రచింపబడిన, శ్రీ సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ముచ్చర్ల ధర్మారావు గార్లచే ప్రచురించిన "శ్రీ సాయి మహాసమాధి " అను పుస్తకమును శ్రీ గురు విశుద్ధానంద భారతి మా గారిచే పుస్తకావిష్కరణ కావించారు. కార్యక్రమంలో శ్రీ శుద్ధ చైతన్యానంద స్వామి , మాజీ మంత్రి మానుగుంట మహీదర్ రెడ్డి , కేటీఆర్ విద్యాసంస్థల చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి, సాయిబాబాదేవస్థానం అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, మడతల కస్తూరి రెడ్డి, గాయం బలరాం రెడ్డి దంపతులు, సింగరాజు మాల కొండే శ్వరరావు, నాగేశ్వర్ రెడ్డి, అంకయ్య స్వామి, బ్రహ్మయ్య స్వామి పాల్గొన్నారు. అనంతరం మాతాజీ సత్సంగ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు మాతాజీ గారు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము చేశారు.

విద్యార్థులకు తాగునీటి సామగ్రి అందజేత

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని అంబవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల త్రాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు మాజీ సర్పంచ్ గుంటి మదుగు వెంకటరామరాజు ఆదివారం పాఠశాలను సందర్శించి 10 స్టీల్ డ్రమ్ములు, 10 స్టూల్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్‌కు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల గురించి తెలియజేస్తే వెంటనే స్పందించి అవసరమైన సామగ్రిని అందించిన దాత వెంకటరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.దాత వెంకటరామరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి తమ కుటుంబ వారసత్వ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా అవసరాలు తమ దృష్టికి తీసుకువస్తే పాఠశాల అభివృద్ధి, పిల్లల ప్రగతి కోసం తన వంతు సహ కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. దాత వెంకటరామరాజుకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. విద్యా ప్రోత్సాహక కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కొండూరు నారాయణరాజు, ముప్పాల శ్రీరాములు రాజు తదితరులు పాల్గొన్నారు.

1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజాబాబు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 08వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గంగా భవానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - తాళ్లూరు : జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగాభవాని అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. పూజారు ప్రకాశ రావు, కామేశ్వర శర్మ, బాలరాజు, విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈఓ వాసు బాబు, ఆర్ఏ ప్రసాద్ భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించారు.

ఆలయట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల

జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శ్రీగుంటి గంగాభవానీ ఆలయట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆలయ ఈవో వాసుబాబు ఆదివారం తెలిపారు. జిల్లా దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాను సారం శ్రీగుంటి గంగాభవానీ ఆలయట్రస్ట్ బోర్డు నియామకం చేపట్టేందుకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపా రు.ఏపీ దార్మిక పరిషత్ ద్వారాట్రస్ట్ బో ర్డు నియామకం జరుగుతుందన్నారు.ఆసక్తి గలవారు ధరఖాస్తులను20 రోజులోపు ఏపీ దార్మిక పరిషత్కు అంజేయాలన్నా రు.అన్ని గ్రామాలపంచాయతీలవద్ద, తహసీల్దార్ కార్యాలయం వద్ద నోటీస్-బోర్డులను అందుబాటులో వుంచినట్లు తెలిపారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పామూరు : సిఎస్ పురం మండల ఎస్టియు నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం పామూరు లోని వివేక విద్యాసంస్థల ఆవరణలో జరిగింది. నూతన శాఖ అధ్యక్షులుగా షేక్ ఖాదర్ భాష, ప్రధాన కార్యదర్శిగా దాసరి నాగయ్య, జిల్లా కౌన్సిలర్ గా బైరెడ్డి వెంకటరెడ్డి, మహిళా కార్యదర్శిగా శాగం సుజాత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మన్నే హరినాథ్ రెడ్డి, పరిశీలకునిగా గద్దె సుధాకర్ రావులు హాజరయ్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఖాదర్ బాషా, దాసరి నాగయ్య లు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, 12వ పీఆర్సీ కమిటీని నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ హెచ్ ఎస్ క్యాష్ లెస్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు

విశాలాంధ్ర-టంగుటూరు : టోల్ ప్లాజా టంగుటూరు పరిధిలోని తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 24-25 విద్యా సంవత్సరానికి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి భ్రమరాంబిక రూ.10వేలు, తేజస్వి రెండవ బహుమతి రూ.5000 నగదు బహుమతి ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ వి సుధారాణిని జిల్లా డిఆర్ఓ చిన్న ఓబులేసుచే జ్ఞాపకం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింహపురి ఎక్స్ప్రెస్ ప్రతినిధి అనిల్ కుమార్ రెడ్డి డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు టోల్ ప్లాజా పి ఆర్ ఓ కొత్తపల్లి నరసింహారావు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రమేష్ బాబు ఉపాధ్యాయులు కే మాధురి నిర్మల సరస్వతి జ్యోతి పాల్గొన్నారు. టోల్ ప్లాజా వారు తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపిక చేసినందుకు గ్రామ సర్పంచ్ తలపనేని రవికుమార్ పాఠశాల సిబ్బంది సురేష్ రెడ్డి టోల్ ప్లాజా సింహపురి వే ఎక్స్ప్రెస్ ప్రతినిధి అనిల్ కుమార్ రెడ్డిని కె.నరసింహారావుని టోల్ ప్లాజా కార్యనిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరొందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం ప్రీతికరమైన రోజు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో పూజ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నారాయణస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవదర్శనం పొందారు.అభిషేక సమయంలో దేవస్థానం పరిసరాలు మంత్రోచ్చారణలతో మార్మోగాయి. పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలతో అర్చకులు స్వామివారికి సంప్రదాయ ప్రకారం అభిషేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరించారు అనంతరం గోపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గో శాల వద్ద గోవును పవిత్రంగా అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేయగా భక్తులు శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. తదుపరి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ కుటుంబ సభ్యులు, చావా సుబ్బయ్య, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారి 35 నగరోత్సవం

విశాలాంధ్ర -చీమకుర్తి : శ్రీ కనకదుర్గ అమ్మవారి 35 నగర ఉత్సవం కార్యక్రమం వైభవంగా చీమకుర్తిలో నిర్వహించారు. గంగా పార్వతీ వర్ధిని సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి 35వ నగర ఉత్సవం 516 కలిశాల ఊరేగింపు అమ్మ వారి ఆశీస్సులతో సోమరాజు పల్లి వెంకటేశ్వర శర్మ, రాఘవేంద్ర శర్మ, పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ హ్యాట్రిక్ ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శిద్దా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటేశ్వర్లు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు నియామకం

విశాలాంధ్ర - తాళ్లూరు : తాళ్లూరు మండల ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవోగా గ్రామ, వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో వంకాయలపాటి శ్రీనివాసరావును నియమిస్తూ ఎంపీడీవో పి.అజిత ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలే గ్రామసచివాలయ, వార్డులకు నూతనంగా డిప్యూటీ ఎంపీడీవో వి.శ్రీనివాసరావును నియమించారు. పర్చూరు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ జిఎస్‌ఈబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పై తాళ్లూరు మండలానికి వచ్చారు. ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవోగా వున్న తూర్పుగంగవరం పంచాయతీ కార్యదర్శి నాగమల్లేశ్వరి మూడు పంచాయతీలకు ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్నారు. పనిభారం అధికంగా వుండటంతో జిఎస్‌ఈ బ్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవో వి.శ్రీనివాసరావును ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవోగా నియమిస్తూ ఎంపీడీవో ఉత్తర్వులు జారీ చేశారు.

వైద్య ప్లాస్టిక్ యంత్రాలపై ముందస్తుగా పరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : వైద్య విభాగంలో కొత్తగా వస్తున్న యంత్రాలను ఒక రకమైన ప్లాస్టిక్ యంత్రాలతో ముందు పరీక్షలు నిర్వహించిన తర్వాత మానవాళిపై ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయని అరవింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మందలపు నరేంద్రబాబు, డాక్టర్ భాను తేజ తెలిపారు. నగరంలోని కె.బి సమావేశ మందిరంలో సీఎంఈ ద్వితీయ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒలంపస్ సహకారంతో అరవింద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ సెమినార్ నిర్వహించినట్లు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్ ట్రబుల్ ఎక్కువగా వస్తుందని అది అనేక రూపాలలో కనుపండుతున్నదని దానికోసం ఎండోస్కోపి కొలనోస్కోపి బ్రాంకోస్కోపి ద్వారా కనబడతాం జరుగుతుందని తెలిపారు. కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో వైద్య విధానం వస్తున్న మార్పులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సెమినార్కు డాక్టర్ సుబ్బారావు నాయుడు, డాక్టర్ హరిబాబు, హైకోర్టు న్యాయవాది ఏడుకొండలు, నగరంలోని ప్రముఖ వైద్యులు, జిల్లాలోని వైద్యులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తిలో ప్రారంభించిన ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్‌కు డాక్టర్ జవహర్, చీమకుర్తి సీఐ ప్రసాదు, డాక్టర్ భాష చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది. చీమకుర్తి పట్టణంలో ఏడు డెంటల్ స్పెషాలిటీ సేవలు ఒకే చోట కలిగిన మొట్టమొదటి బ్రాంచ్, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్య భద్రత కలిగిన ఏకైక డెంటల్ హాస్పిటల్ మంచి ముకుర్తిలో అనుభవజ్ఞులైన డాక్టర్లు అన్ని స్పెషాలిటీ డాక్టర్లు అన్ని స్పెషాలిటీ సేవలు ఒకే చోట అంతర్జాతీయ స్థాయిలో దంత వైద్య టెక్నాలజీ లాంటి ఆధునిక పరికరాలతో చికిత్స కాస్మోటిక్ వైద్యం స్మైల్ డిజైనింగ్ లాంటి మెరుగైన చికిత్సలు కలిగి ఉందని, అలాగే సింగిల్ సిటింగ్ లో రూట్ కెనాల్ ట్రీట్మెంట్ చేయటం చిగుళ్ల సంరక్షణకు ఆర్టో స్కానింగ్ మరియు ఫ్లాప్స్ ద్వారా చిగుళ్ళు బలపరచటం ఆధునిక పద్ధతిలో ఇంప్లాంట్స్ ద్వారా చికిత్స దంతాలు కట్టడం ఇలాంటి చికిత్సలన్ని కూడా ఉన్నాయని డాక్టర్లు తెలియజేశారు. ఈ హాస్పిటల్ ప్రజలకు శని ఆదివారాల్లో ఉచిత దంత చికిత్స చేయబడతాయని దీని అడ్రస్ శిద్ధాస్ కాంప్లెక్స్ పోలీస్ స్టేషన్ ఎదురు మెయిన్ రోడ్డు అని తెలిపారు.

మార్కాపురం జిల్లా ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చింతగుంట్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మార్కాపురం జిల్లా ఏర్పాటు పోరాటయోధుడు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఫ్లెక్సీకు ఆదివారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు .ఈ సందర్భంగా సీఎం డిప్యూటీ సీఎం లను ఎమ్మెల్యే నారాయణరెడ్డి లకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టీడిపి అధ్యక్షుడు ఎం బాబురావు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి ,తెలుగు యువత నాయకుడు మూవా కాటమరాజు,టిడిపి నాయకులు వేంపాటి టు శ్రీకాంత్ రెడ్డి ,అంకాల రోశయ్య , తిరుపతయ్య ఏడుకొండలు ,శ్రీను పాపయ్య గురవయ్య పెదనారాయణ మహేష్ లు పాల్గొన్నారు.

నేడు హసనాపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని హసనాపురం గ్రామంలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. హసనాపురం గ్రామంలో ఉదయం 8-30 గంటల నుండి, సాయంత్రం 6 గంటల వరకు ఆర్డిఎస్ఎస్ కొత్త లైన్ వేయడం జరుగుతుంది కావున విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా తెలిపారు.

అమరావతిలో జనవరి 3 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతినోట తెలుగుమాట అన్న నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రసారస్వత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష బడి భాష మాత్రమేకాదని అమ్మఒడి భాషగా గుర్తించాలని, అధికార భాషగానే కాకుండా మమకార భాషగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క తెలుగువారు కృషిచేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచరను నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలులో ఆవిష్కరించారు. 2026 జనవరి 3,4,5 తేదీల్లో అమరావతిలోని శ్రీ సత్యాసాయి స్పిరిచ్యువల్ సొసైటీలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు మహాసభలు ప్రారంభిస్తారని వీరితోపాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, భారత ఉపరాష్ట్రపతి, ఆరు రాష్ట్రాల గవర్నర్లు పాల్గొంటారన్నారు. మూడు రోజులు జరిగే సభల్లో పద్య, వచన, అవధాన, భక్తి, సాహిత్య సదస్సులు, పత్రిక, బాలసాహిత్య, జానపద, ఛ్లినం, చలనచిత్ర, సాహిత్యాలపై సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవిదేశాల నుంచి అనేకమంది తెలుగువారు మహాసభల్లో పాల్గొంటున్నారని ప్రకాశంజిల్లా కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్య అభిమానులు మూడు రోజులు జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నందమూరి తారకరామారావు వేదిక, శ్రీనాథకవి వేదిక, తూము నరసింహదాసు వేదిక, డాక్టర్ ఘంటశాల, డాక్టర్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం వేదిక, రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం, కొప్పరపు కవుల వేదిక, జాషువా, కరుణశ్రీ వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు, సభా కార్యక్రమాలు, పూర్ణకుంభ ప్రధానోత్సవం, ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం, సౌజన్య సేవా పురస్కారాల ప్రదానోత్సవం, గ్రంథాల ఆవిష్కరణలు, ఆంధ్రమేవ జయతే ప్రత్యేక సంచిక ఆవిష్కరణ, కవి సమ్మేళనాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే కవులకు ఎటువంటి ప్రవేశ రుసుం లేదని, అందరికి భోజన, సాధారణ వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నెక్స్ట్‌జెన్ స్కూలు డైరక్టర్లు మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్, అరవింద, శ్రీవిద్య, ప్రిన్సిపాల్ రమేష్ కృష్ణ పాల్గొన్నారు.

సీఐ రాంబాబుకు అభినందన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను బాపట్ల పట్టణ సీఐ ఆర్.రాంబాబును జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినదించారు.దొంగతనాల కేసులను ఛేదించడం,అదేవిధంగా బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ క్రమ బద్దీకరణ,వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను ఆయనకి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

నేడు బాపట్లకు విజయ్‌కుమార్ రాక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ ఐఏఎస్ అధికారి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దళాధిపతి విజయ్ కుమార్ సోమవారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని పటేల్ నగర్ 1వ లైన్‌లోని సాయిరాం కన్వెన్షన్ హల్‌లో జరుగు సమావేశానికి హాజరవుతారని నిర్వాహకులు సన్నీ తెలిపారు.

విజయ్ పిలుపు యువత భవితకు మలుపు అనే అంశంపై ముఖ్య ప్రసంగం చేయనున్నారని తెలిపారు.ఈ కార్యమానికి ప్రతినిధులు, జిల్లా ప్రజలు,నిరుద్యోగ యువత,పార్టీ నాయకులు,అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ అత్తులూరి సుభాష్ దినకర్ కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - రేపల్లె : 1979- 80 పదోతరగతి భగవాన్ సత్యసాయి హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం భగవాన్ హైస్కూల్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని కోలాహలంగా సందడి వాతావరణంలో సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.చదువుకునే రోజుల్లో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకచోట చేరి సమ్మేళనాన్ని సందడిగా ప్రశాంత వాతావరణంలో ఆదివారం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు.భగవాన్ సత్య సాయి హైస్కూల్లో చదువుకుని అమెరికా, స్విజర్లాండ్,ఆస్ట్రేలియా తదితర దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ వివిధ వృత్తులలో స్థిరపడిన 79-80 సంవత్సర బ్యాచ్ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,సాయినాథ్,వెంకట్రావు, సుబ్బారావు,కృష్ణకుమారి, రాజ్యలక్ష్మి,వసుంధర లక్ష్మీకుమారి,పూర్వ విద్యార్థులు సీతారామయ్య,సిహెచ్ వెంకటేశ్వరరావు,ఎస్వీఎస్ ప్రసాద్,చల్లా శ్రీనివాస్, బేబీ సతీష్,ఎండి వసుంధర,ఎల్.అనురాధ,మహేష్,మాజేటి ప్రభాకర్,షేక్ ఖలీల్,ఎడ్లపాటి శ్రీధర్,ఎస్.పద్మజ,భవాని,రంగనాథ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ అనాధ బాలికలను ఆదుకోవాలి: గౌరీ రామకుమారి

విశాలాంధ్ర - రేపల్లె : ఆశ్రమంలోని అనాధ బాలికలను ఆదుకోవటానికి కలిగిన ప్రతి ఒక్కరూ సహృదయముతో ముందుకు రావాలని ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు గౌరీ రామకుమారి అన్నారు.ఆదివారం పట్టణంలోని ఇసుకపల్లి రోడ్డులో ఉన్న దయానంద బాలికల ఆశ్రమానికి ఆర్యవైశ్య మహిళా సంఘం నుండి ఒక నెల రోజులు ఉదయం అల్పాహారం క్రింద మినప పప్పు,ఇడ్లీ రవ్వ,బొంబాయి రవ్వ, సేమియా,తైదు పిండి,జొన్న పిండి,ఒక సీలింగ్ ఫ్యాను ఆశ్రమానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గౌరీ రామకుమారి,ప్రెసిడెంట్ ఆకుల సత్యవతి,సెక్రటరీ కార్మ్యారి నాగలీల,ట్రెజరర్ మల్లేశ్వరి,పెదతాటి విజయ,పువ్వాడ సుందరి,ఆశ్రమ బాలికలు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర -జె.పంగులూరు : మండలంలోని బైయటమంజులూరు గ్రామానికి చెందిన సరికొండ కొండమ్మ భర్త ఆదిరాజు ఈమె కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేక పగలు అంతా గ్రామంలో తిరిగి సాయంత్రానికి ఇంటికి చేరుకుంటుందని, అయితే గత నెల 29వ తేదీ ఉదయం 10గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లిన ఆమె సాయంత్రానికి ఇంటికి రాకపోవడంతో అప్పటి నుండి ఆమె కోసం వెతుకుతున్న కుటుంబ సభ్యులకు ఆమె ఆచూకీ తెలియలేదు.శనివారం రాత్రి రేణింగవరంలోని జె.పంగులూరు పోలీస్ స్టేషన్లో కొండమ్మ కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.వినోద్‌బాబు తెలిపారు. జెపంగలూరు ఎస్సై నెంబర్ 9121102152,అద్దంకి రూరల్ సీఐ నెంబర్ 9121102166, చక్రవరపు విజయలక్ష్మి (కొండమ్మ కుమార్తె) నెంబర్ 6304952840 ఈ నెంబర్లకు తెలుపవలెనని కోరారు.

12 ఎన్ఆర్‌పిఎం హైస్కూల్‌లో జాబ్‌మేళా

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన చీరాల ఎన్ఆర్‌పిఎం హైస్కూల్‌లో భారీ జాబ్ మేళా జరగనుంది.ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికి రూపొందించిన పాంప్లెట్‌ను శనివారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉద్యోగ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంతో పాటు,పరిశ్రమలు యువత మధ్య వారధిలా పనిచేస్తోందని పేర్కొన్నారు. డిగ్రీ,ఇంటర్,ఐటిఐ,పాలిటెక్నిక్ తదితర అర్హతలున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, కూటమి నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వనజకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కర్లపాలెం మండలం ఎంపీపీ యారం వనజ జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నివాసంలో ఎంపీపీ వనజ,కర్లపాలెం మండలం నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు.ఆమె వెంట గణపవరం సర్పంచ్ అంకమ్మ, వైసీపీ నాయకులు పేరాల వెంకట సురేష్, అంబేద్కర్ సేవా సమాజం గౌరవ అధ్యక్షులు పరమానంద కుమార్, ఎంపీటీసీ ఆసిఫ్,రమేష్,రాజేష్,మైనార్టీ నియోజకవర్గ కన్వీనర్ తాజ్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించేందుకు కృషి

డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - సంతమాగులూరు : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు మన బాలభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూలు డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి తెలిపారు.ఈనెలలో జరగనున్న స్కూల్ గేమ్స్,పాఠశాల స్థాపించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2026 జనవరిలో వార్షిక వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు.అందులో భాగంగా ఆదివారం పుట్టావారిపాలెంలోని పాఠశాల ఛాంబర్లో కరస్పాండెంట్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లు(ఎస్సై),ఏవో పవన్ కుమార్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ 2006 జూన్ నెలలో 450 మంది విద్యార్థులతో పాఠశాలను స్థాపించినట్లు చెప్పారు.ప్రస్తుతం 1250 మంది పిల్లలు ఉన్నారని,సంతమాగులూరు మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి విద్యార్థులు తమ స్కూలుకు వస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకు ప్రధాన కారణం గత మూడేళ్లుగా ఐఐటీ,ఒలంపియాడ్ సిలబస్‌తో విద్యా విధానంలో ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందని,తద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు.చదువుతో పాటు కాంపిటీషన్ పోటీలు,క్రీడలలోనూ స్కూల్ తరఫున పిల్లలు ఉత్తమ ప్రదర్శన చేస్తున్నారని పేర్కొన్నారు.ఏటా డిసెంబర్‌లో గేమ్స్ ఏర్పాటు చేసి,విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈఏడాది కూడా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి సీతారామిరెడ్డి, ఖోఖో క్రీడల్లో భారతకు ప్రాతినిధ్యం వహించిన పోతిరెడ్డి శివారెడ్డి హాజరుకానున్నారని వివరించారు.తమ పాఠశాల అభ్యున్నతికి సహకారాన్ని అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందికి,శ్రేయోభిలాషులకు యాజమాన్యం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ మైనారిటీ ఉపాధ్యక్షులుగా రియాజ్

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల పరిధిలోని చందోలు గ్రామానికి చెందిన ఎండి రియాజ్‌ను బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా అధిష్టానం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని కలిసి ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ షేక్ బాజీ,మండల కన్వీనర్ ఉయ్యూరు లీల శ్రీనివాస్‌రెడ్డి,వైయస్సార్సీపి మండల యువజన విభాగ అధ్యక్షులు షేక్ మౌలాలి,మాజీ ఎంపీటీసీ సభ్యులు చేబ్రోలు వీరయ్య,అహ్మద్ హుస్సేన్,మునీర్,సుమంత్ తదితర నాయకులు ఉన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

- రూ. 21.2 లక్షల విలువ గల 37 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- రూ. 40 లక్షల విలువ గల 60 బైకులను రికవరీ
- వాహనాలకు సేఫ్టీ లాక్‌లు,జిపిఎస్ వంటి పరికరాలు అమర్చుకోవాలి
- జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాలో వరుసగా చోటుచేసుకున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా ఛేధించి,దొంగతనాలకు పాల్పడుతున్న వారిని చాకచక్యంగా అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కగ్గ సాంబశివరావు,దాసరి గోపిరాజు,దాసరి దుర్గారావులు వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.కగ్గ సాంబశివరావు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ చెడు వ్యసనాలు,విలాసాలకు అలవాటు పడటం వల్ల వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో,గత రెండు సంవత్సరాలుగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు.ఇళ్ల ముందర,ఆసుపత్రుల వద్ద పార్క్ చేసిన బైకులను దొంగతాళాలతో లాక్ తెరిచి దొంగతనం చేస్తూ వచ్చాడన్నారు.బాపట్ల, గుంటూరు,పల్నాడు,విజయవాడ,ఎన్‌టీఆర్ జిల్లాల్లో వరుస దొంగతనాలు చేసినట్లు తేలిందన్నారు.దొంగతనం చేసిన వాహనాలను ఇతర జిల్లాల్లో విక్రయించేవాడన్నారు.ఇతడి మీద గతంలో ఎటువంటి కేసులు లేవు,మొత్తం 33 బైకులను దొంగిలించినట్లు గుర్తించారన్నారు.బాపట్ల టౌన్ పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారని తెలిపారు.దాసరి గోపిరాజు,దాసరి దుర్గా రావు ఇద్దరూ అన్నదమ్ములు చీరాల పరిసరాల్లో చీపురులు అమ్ముతూ జీవనం సాగిస్తారన్నారు.సంపాదన సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత 6 నెలలుగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. చీరాల-1 టౌన్,అద్దంకి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 4 ద్విచక్ర వాహనాలను దొంగిలించారన్నారు.చీరాల-1 టౌన్ పోలీసులు వీరిని ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారన్నారు.

బాపట్ల జిల్లాలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను బాపట్ల సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ ప్రేమయ్య వారి సిబ్బంది,జిల్లా పోలీస్ యంత్రాంగంతో కలిపి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారన్నారు.వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని,సీసీ కెమెరాల ఆధారంగా వరుస కేసులను చాకచక్యంగా ఛేదించి, దొంగతనాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేశారన్నారు. దొంగిలించబడిన రూ. 21.2 లక్షల విలువగల 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనాల దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గడిచిన వారం రోజుల్లో జిల్లా పోలీస్ యంత్రాంగం రూ. 40 లక్షల విలువ గల 60 బైకులను రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వాహనాలకు సేఫ్టీ లాక్‌లు, జిపిఎస్ పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి వాహనాలను కొనుగోలు చేసేవారు,వాహనాలు దొంగతనాలకు గురికాకుండా ఉండేందుకు సేఫ్టీ లాక్‌లు,జిపిఎస్ ఏర్పాటు చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రజలకు తెలిపారు.ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను సమర్థవంతంగా ఛేధించి,ముద్దాయిలను అరెస్ట్ చేసి,37 వాహనాలను సీజ్ చేసినందుకు సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఇన్స్పెక్టర్ ప్రేమయ్య,బాపట్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, చీరాల-1 టౌన్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు,సిసిఎస్ ఎస్సై రాంబాబు,సిసిఎస్ కానిస్టేబుల్స్ కోటేశ్వరరెడ్డి, కృష్ణ,సురేష్,దాసు,చిరంజీవి,హోంగార్డ్ రవూఫ్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.ఈ సమావేశంలో సిసిఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్,సిసిఎస్ సిఐ ప్రేమయ్య,బాపట్ల టౌన్ సిఐ రాంబాబు,చీరాల-1 టౌన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

అక్కతమ్ముడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణల కారణంగా తరచుగా వాహనాలు ప్రమాదాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆక్రమణదారులను కట్టడి చేయటం పోలీసులకు తలకు మించిన భారంగా పరిణమించింది.ఆదివారం స్థానిక ఐలాండ్ సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదం అక్కడ ఉన్న వందలాది మందిని కలచివేసింది.తూర్పుపాలెం పంచాయితీ బడేవారిపాలెంకు చెందిన ఆశా సంతోషిని (20)గౌతమ్ జైకృష్ణ (18) ద్విచక్ర వాహనంపై చెరుకుపల్లి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉప్పులోడుతో గుడివాడ వెళుతున్న ఏపీ16టిఏ0689 నంబరు గల లారీ తగలడంతో టైర్ల కింద పడి ఇరువురికి కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి.ప్రధాన రహదారి కావడంతో అక్కడే ఉన్న వందలాది జనం సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదాన్ని చూసి నిశ్చేష్టులైపోయారు.దగ్గరకు వెళ్లేందుకు కూడా ఎవరు సాహసించలేకపోయారు.కొంత సమయం తర్వాత పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను గుళ్లపల్లిలోని ప్రైవేట్ పాఠశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. జాతీయ రహదారి గుళ్ళపల్లి నుండి ఖాదర్ ఖాన్ సెంటర్ వరకు డివైడర్ ఏర్పాటు చేసినప్పటికీ రోడ్డుపై చిరు వ్యాపారులు వ్యాపారాలుతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.పోలీసులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఉన్నతాధికారులు ఈ ఆక్రమణలపై దృష్టి సారించి వాటిని మరోచోటకు తరలించే ప్రయత్నం చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నార్కెట్పల్లి హైవేలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.ఆదివారం అద్దంకి సింగరకొండ రోడ్డులో ఇటీవల ప్రమాదాలు జరుగుతున్న నామ్ రోడ్డు జంక్షన్‌లలో భారీ గేట్లు ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్లు అంటించారు. వాహనదారులు భద్రత నియమాలు పాటించాలన్నారు.

బాపట్ల వ్యవసాయ కళాశాలలో పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యనభ్యసించిన 1975-79 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తాము కళాశాలలో చదువుకొని 50 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో పూర్వ విద్యార్థి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరినొకరు కుశల ప్రశ్నలతో పలకరించుకుంటూ,ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ 2025వ సంవత్సరాన్ని తమ స్వర్ణోత్సవ సంవత్సరంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు.సుదీర్ఘమైన కాలం తరువాత కలుసుకున్న ఉద్వేగంతో ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఒకరి అనుభవాలను మరొకరితో ఎటువంటి అరమరికలు లేకుండా పంచుకున్నారు.మొత్తం 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ పున:కలయికలో నలుగురు మహిళా విద్యార్థినులు కూడా ఉండటం విశేషం.ఇక్కడ విద్యానంతరం వైద్య విద్యనభ్యసించి వైద్య వృత్తి చేపట్టిన నలుగురు ఎంబిబియస్ డాక్టర్లు,అఖిల భారత సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో కృతార్థులై ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన నలుగురు అధికారులు, బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్లు,వివిధ రంగాల్లో నిష్ణాతులై తమ పదవులకు వన్నె చేకూర్చి,తమ కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన ఉన్నత విద్యావంతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలలో వివిధ హోదాలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి ఉద్యోగ విరామం పొందిన వీరు సంఘటితమై తమకు విద్య నేర్పిన 12 మంది గురువులకు వేద పండితుల వేదాశీస్సులతో పట్టు వస్త్రాలను బహూకరించి ఘన సన్మానం చేసి గురుభక్తిని చాటుకున్నట్లు ఈ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి సంఘం నాయకులు జె.ధర్మారావు, పి.రాజశేఖరరావు తెలిపారు.చివరిగా ప్రస్తుత విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి,విద్యార్థులకు ఉన్నత విద్యానంతర ఉద్యోగావకాశాలపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి,ఇతర బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని,అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అర్జీలను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు అంద జేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమా చారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.

శిథిలావస్థకు చేరిన కల్వర్టులు కూల్చివేత

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని నక్క బొక్కలపాడు నుండి రాజుపాలెం గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాన కల్వర్టులు శిదిలావస్థకు చేరి పగుళ్లు ఏర్పడటంతో ఆదివారం కల్వర్టులను యంత్ర పరికరాలతో కూల్చివేశారు. నక్కబొక్కలపాడు నుండి మార్టూరుకు రోడ్డున ప్రయాణించాలంటే భారీ గోతులు ఏర్పడటంతో చిలకలూరిపేట ప్రయాణించాలంటే వాహనదారులు నానా అవస్థలు పడుతూ ఉండటంతో నిత్యం గ్రానైట్ లారీలు గ్రానైట్ ఫ్యాక్టరీకి ట్రాన్స్పోర్ట్ నక్క బొక్కలపాడు నుండి రాజుపాలెంకు తిరుగుతూ ఉంటాయి.అలాగే చిలకలూరిపేట పోవాలంటే సులువు మార్గం ఉండటంతో ప్రయాణికులు వాహనదారులు ఈ రోడ్డు మార్గాన ప్రయాణిస్తూ ఉంటారు.ఇటీవల మూడు కల్వర్టులకు శిథిల వ్యవస్థకు చేరడంతో పగులు ఏర్పడి కూలిపోయే దిశగా ఉండటంతో స్థానికులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుపోగా స్పందించిన మంత్రి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి వెంటనే కల్వర్టు నిర్మాణాలకు ఎస్టిమేషన్ ఏసి వెంటనే నూతన కల్వర్టులు నిర్మించాలని ఆదేశాలు ఇవ్వడంతో ఆదివారం నూతన కల్వర్టుల కోసం శిథిల వ్యవస్థకు చేరిన కల్వర్టులను కూల్చివేశారు.నూతన కల్వర్టుల పనులు ప్రారంభించారు. మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.33 లక్షలు కేటాయించడంతో రాజుపాలెం, కొనిదన,నక్కబొక్కలపాడు,బల్లికురవ,చెన్నుపల్లి,ముక్తేశ్వరం,గుంటుపల్లి, అంబడిపూడి,సూరేపల్లి గ్రామస్తులు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రియల్ ఎస్టేట్ లక్కీ విజేత అమూల్య

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెం-ఏల్చూరు టోల్ ప్లాజా సమీపంలో రియాలిటీ రియల్ ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో రెండున్నర సెంట్ల ఓపెన్ ప్లాట్‌పై ఆదివారం లక్కీ డ్రా నిర్వహించారు.అతిథులుగా సంతమాగులూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుయాదవ్, కామేపల్లి,సంతమాగులూరు సర్పంచులు గుండపనేని సురేష్,పుచ్చకాయల నాగేశ్వరరావు,మండల టీడీపీ నేతలు దుద్దేల చిన్న గాలయ్య హాజరయ్యారు.ఈసందర్భంగా అతిథుల సమక్షంలో నిర్వాహకులు లక్కీ డ్రా తీయించారు.అందులో అన్నవరప్పాడుకు చెందిన గోపు అమూల్య,తండ్రి వెంకటరెడ్డి రెండున్నర సెంట్ల ప్లాట్‌ను సొంతం చేసుకున్నారు.అలాగే ద్వితీయ,తృతీయ స్థానాల్లో ఏల్చూరుకు చెందిన ఫ్రెండ్స్ ఫ్లెక్సీ ప్రింటింగ్ (ఫ్రిజ్),బండారు అంజయ్య(సోఫా సెట్)తో పాటు మరో ఇద్దరు సైకిల్,డ్రెస్సింగ్ టేబుళ్లను కైవసం చేసుకున్నారు.అనంతరం విజేతను శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో పరిసర ప్రాంతాలు నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ సుబ్బరాజు తెలిపారు.ఆదివారం అద్దంకి నాం రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు.హెల్మెట్ ధరిస్తే ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకోవచ్చున్నారు. హెల్మెట్ లేకపోతే కేసులు నమోదు చేస్తామన్నారు.

వాహనదారులకు పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - బాపట్ల : వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై విజయ్ కుమార్ అన్నారు.పట్టణంలోని గడియార స్తంభం వద్ద ఆదివారం ఎస్సై విజయ్ కుమార్ వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ నియమ,నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏరియాలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అనాధ శరణాలయంలో శిరీష జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు శివ ఫౌండేషన్ అనాధ శరణాలయంలో మేకపాటి శిరీష 27వ జయంతి వేడుకలు ఆదివారం ఒంగోలు సంతపేటలోని శివ ఫౌండేషన్ శరణాలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో శిరీష భర్త మహేంద్ర నాథ్ మాట్లాడుతూ శిరీష ఇటీవల గ్యాస్ ఫైర్ ఆక్సిడెంట్ లో గత నాలుగు నెలల క్రితం చనిపోయినది. ఆమె జ్ఞాపకార్థం ఈనెల 27వ తేదీన జయంతి వేడుకలు జరిపినాము. అలాగే ప్రతి సంవత్సరం శిరీష జయంతి వేడుకలు మరియు వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుతాము. ఆమె జ్ఞాపకార్థం కోసం కొన్ని సేవా కార్యక్రమంలో శిరీష పేరు మీద చేయదలచినాము. ఈ కార్యక్రమంలో శిరీష అత్తమామలు అయినా పద్మావతి మరియు మామగారు మాల్యాద్రి శిరీష చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులైన కోరుకొండ సుబ్బారావు, ప్రతాపరెడ్డి అశోకు, ఎస్కే కాలేశావలి జనం గుండె చప్పుడు ఎడిటర్ ఆనంద్ డీజే ఛానల్ రిపోర్టర్ కొత్తపట్నం శీను, వజ్రాయుధం ఎడిటర్ మంకాల రామకృష్ణ , ఓ టీవీ ఎడిటర్ టి శైలజ , స్వాతికిరణం స్టాఫ్ రిపోర్టర్ బి సంజీవరావు , అక్షర ప్రకాశం ఎడిటర్ శ్రీనివాసరావు , కలలదండోరా ఎడిటర్ ప్రసాద్ ,శ్రీకృష్ణ రథం ఎడిటర్ బచ్చు కోటేశ్వరరావు , డి ఛానల్ రిపోర్టర్ శేఖర్ వాణి న్యూస్ ఎడిటర్ శ్రీనివాసులు మెట్రో ఎడిటర్ భాషా తెలుగు తల్లి ఎడిటర్ ఎం మాల్యాద్రి. ఫోటోగ్రాఫర్ సుబ్బయ్య తదితర మీడియా మిత్రులు పాల్గొని శిరీష చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరము పేదలకి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.

పూర్వ విద్యార్థుల వనసమారాధన

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్‌లో ఆదివారం మంగళగిరి సీకే హైస్కూల్‌లో 1982-83 సంవ త్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఐదవ వన సమారాధన కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల్లో వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలలో స్థిరపడిన 42 సంవత్సరాల క్రితం నాటి బాల్యమిత్రులు ఒకచోటకు చేరి, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ, ఆనందోత్సవాలతో గడిపారు. ఈ సందర్భంగా వీజే విద్యాసంస్థల డైరెక్టర్, పూర్వ విద్యార్థి ప్రగడ రాజశేఖర్ మాట్లాడారు. నాటి మధురస్మృతులు, జ్ఞాపకా లను నెమరు వేసుకుంటూ మళ్లీ జీవితంలో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్ళటా నికి పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందరూ రకరకాల వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని, ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉపయోగపడటానికి ఇది ఒక వేదికగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోవాడ దుర్గారావు, జగన్నాథం పార్థసారథి, కె.చంద్రశేఖర్, కమతం శ్రీను, మునగపాటి సీతయ్య, గద్దె రత్నాకర్, మంద్రు శ్రీనివాసరావు, యేమినేని సాంబశివరావు, సింహాద్రి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పేరలి

- రోడ్లపై మురుగునీరు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు
- వీధి కుక్కల స్వైర విహారం
- వాహనాలను పరుగు పెట్టిస్తున్న వీధి కుక్కలు
- గాయాల పాలవుతున్న వాహనదారులు

విశాలాంధ్ర - కర్లపాలెం : రోడ్డుపై మురుగు నీరు పారుతుండటంతో మండల పరిధిలోని పేరలి గ్రామంలోని గౌడపాలెం నుండి మల్లెలవారిపాలెం వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది.పట్టించుకోవాల్సిన

అధికారులు కనీసనం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డుపైనే మురుగు నిలుస్తోంది. దాంతో దోమలు,ఈగలు వ్యాపిస్తున్నాయి.రోగాలు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మురుగు నిలుస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మురుగు నీటితో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విష పురుగులు సంచరిస్తున్నాయని భయాందోళనకు గురవుతున్నారు.ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు,గ్రామస్తులు కోరుతున్నారు.మండల పరిధిలోని పేరలి గ్రామపంచాయతీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.గ్రామంలో కుక్కలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు,వృద్ధులు,వాహనదారులను వెంబడించి పరుగులు పెట్టిస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.రాత్రి వేళల్లో రోడ్లపైకి గుంపులు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్లే వారిపై దాడులు చేస్తుండటంతో కుక్కలు కనబడితే చాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించవల సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

అంటరాని ప్రేమకు ఎంటెక్ విద్యార్థిని బలి

విశాలాంధ్ర-ఒంగోలు : అంటరాని ప్రేమకు కులం కాటుకు గురై స్థానిక కబాడీపాలెం కు చెందిన మైరాల నళిని అనే ఎంటెక్ యువతి ఆదివారం ఉదయం బలవన్మారణంతో మృతి చెందింది. మైరాల నళిని ఎంటెక్ చదివి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ ఉంది. ఈ క్రమంలో ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన సింగూరి శ్రీనివాస్ స్థానిక మహేంద్ర నగర్ కు చెందిన యువకుడు ఈమెతో చాటింగ్ చేసాడు. ప్రేమించానన్నాడు పెళ్లి చేసుకుంటానన్నాడు. ఇదే మాటలు పదేళ్లుగా చెప్తూనే ఉన్నాడు. నువ్వు లేకపోతే నేను అన్నాడు. నీతోనే నా జీవితం అన్నాడు. రాను రాను సింగూరి శ్రీనివాస్ మాట మారింది. తన అవసరాలు తీర్చుకున్నాడు. ఆర్థికంగా కూడా నళిని దోచుకున్నాడు. అవసరాలన్నీ పూర్తయ్యాక కులం అడ్డు వచ్చింది. మీ కులం వేరు మా కులం వేరు మా ఇంట్లో వాళ్ళు పెళ్ళికి ఒప్పుకోవడం లేదు అంటూ కులం కార్డును ప్రయోగించాడు. తన అవసరాలన్నీ తీర్చుకొని ప్రేమించానని వెంటపడి పెళ్లి చేసుకుంటానని నమ్మించి పది సంవత్సరాలుగా తనను అన్ని విధాలుగా వాడుకొని అన్యాయం చేసిన శ్రీనివాస్ వైఖరికి విరక్తి చెందింది. ఆదివారం వేకోసమున తన ఇంట్లోనే రూమ్లో చీరతో ఉరి వేసుకుని బలవన్ మరణం చెందింది. తన చావుకు సింగోతు శ్రీనివాసరావు అతని కుటుంబ సభ్యులు కారణమంటూ రెండు పేజీల సూసైడ్ నోట్ ను స్పష్టంగా శ్రీనివాస్ కులం పేరుతో చేసిన మోసం గురించి స్పష్టంగా సూసైడ్ లెటర్ నల్లిని పేర్కొంది. పోలీస్ కేసు పెట్టిన తనను ఎవరు ఏమి చేయలేరంటూ తనను బెదిరించినట్లు కూడా సూసైడ్ నోట్లో పేర్కొంది. నలుగురు ఆడపిల్లల గల దేవదానం కుటుంబంలో ముగ్గురు ఆడ పిల్లలకు పెళ్లిళ్లు కాగా నళిని నాలుగో సంతానంగా ఉంది. ఇంతకీ నళిని పట్ల అంటరాని ప్రేమ నటించిన అపర వంచకుడు అపర ప్రేమికుడు అగ్నికుల క్షత్రియ చెందినవాడు కావడం విశేషం. నళిని బలవన్ మరణం చెందిన తర్వాత మరల ఇద్దరు మహిళలను నళిని ఇంటికి పంపించి పరిసరాలను గమనించాలని పంపించాడు. నళిని బలవన్ మరణం గురించి స్థానిక కబాడీపాలెం వాసులు దళిత నేత నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. సంఘటన స్థలానికి వెళ్లి నళిని మృతదేహంతో పాటు నళిని రాసిన సూసైడ్ లెటర్ ను నాగేంద్రరావు పరిశీలించారు. ఒంగోలు టూ టౌన్ సిఐ డ్యూటీ పని మీద గుంటూరు వెళ్ళగా ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు నళిని మృతదేహం వద్దకు వచ్చి నీలం నాగేంద్ర సమక్షంలో కుటుంబ సభ్యులను విచారించి. పోస్టుమార్టం నిమిత్తం శ్రవాన్ని ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.

దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతిలోని ప్రధాన గ్రామమైన తుళ్లూరులో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, వీరభద్రస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ భారీ నిధులను కేటాయించింది. శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.2 కోట్ల అంచనాలు, ప్రణాళికలను దేవాదాయ శాఖ ఆమోదించింది. ఇందులో భాగంగా సీజీఫ్ నుంచి రూ.1,33,33,000 గ్రాంట్ మంజూరైంది. మిగిలిన రూ.66,67,000లను గ్రామస్తులు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్‌గా సమకూర్చాల్సి ఉంటుంది. అలాగే వీరభద్రస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి రూ.1.80 కోట్ల అంచనాలను ఆమోదించి, అందులో రూ.1.20కోట్లు గ్రాంట్‌గా విడుదల చేసింది. మిగిలిన రూ.60 లక్షలు గ్రామ ప్రజల నుంచి మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్‌గా వసూలు చేయనుంది. రాజధాని ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గ్రామస్తులు, ఆలయ అధికారుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పునర్నిర్మాణ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, భక్తులు పూర్తి సహకారం అందించాలని ఆలయ ఈఓ కోరారు. సహకారం అందించదలిచిన భక్తులు ఆలయ ఈఓ లేదా అర్చకులను సంప్రదించా లని సూచించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వడ్డేశ్వరంకు చెందిన మాదివాడ శారదను ఆది వారం టీడీపీ నాయకులు పరామర్శించారు. ఆర్థిక పరిస్థితి తెలుసు కున్న గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు రూ.15 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి అందజేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ మస్తాన్ బి, షేక్ కుమార్, నెమలికంటి చిన్ని, శివకుమార్ పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలను చేపడుతోంది. దీనిలో భాగంగా గుంటూరు ఈస్ట్ సబ్-డివిజన్ పరిధిలోని లాలాపేట, ఓల్డ్ గుంటూరు, కొత్తపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 150 మంది రౌడీ షీటర్లకు ఆదివారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిలో చట్టబద్ధ జీవన విధానాన్ని అలవర్చేందుకు అవగాహన కల్పించేందుకు పోలీస్ పరేడ్ గ్రౌండ్, వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, జిల్లా పోలీస్ కార్యాలయం, బ్యాంక్ సెంటర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ మార్గంలో ప్రత్యేక మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం వలన ఎదురయ్యే చట్టపరమైన శిక్షలు, వ్యక్తిగత భవిష్యత్తుపై వచ్చే ప్రతికూల ప్రభావాలు, కుటుంబాలపై ఏర్పడే మానసిక-ఆర్థిక భారం గురించి వివరించారు. శాంతిభద్రతలను కాపాడడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, సమాజాభివృద్ధికి ప్రతి పౌరుడు చట్టబద్ధతను అనుసరించడం అవసరమని సూచిం చారు. రౌడీ షీటర్లు జీవితాల్లో మార్పుకు అవకాశాన్ని ఉపయోగించుకుని, బాధ్యతాయు తమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని అన్నారు. లాలాపేట సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ నేరచరిత్ర చివరికి వ్యక్తిని నాశనానికి నెడుతుందన్నారు. గౌరవం పొందాలంటే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచిం చారు. ఓల్డ్ గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రౌడీ షీటర్లపై నిత్య పర్య వేక్షణ కొనసాగుతుందని, ప్రవర్తనలో మార్పులు తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నా మని తెలిపారు. ఓల్డ్ గుంటూరు ఎస్సై రెహమాన్ రౌడీ షీటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కొత్తపేట ఎస్సైలు రమేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన కళాకారుల మహానాట్య నీరాజనం

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవా లలో భాగంగా రెండవ రోజు ఆది వారం ఉదయం నిర్వహించిన మహా నాట్య నీరాజనం హైలెట్‌గా నిలి చింది. బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో కొనసాగుతున్నాయి. తెనాలికి చెందిన 500 మంది కూచిపూడి నృత్య కళాకారిణులతో జరిగిన ప్రదర్శన ప్రేక్షకులను అబ్బురపరిచింది. నృత్య గురువులు నిర్మలా రమేష్, వెంకట లక్ష్మి, యామిని, వసంత దుర్గ, రంగనాయకి, బాల త్రిపుర సుందరిలు పాల్గొని తమ శిష్య బృందంతో నాట్య ప్రదర్శనలు చేసి పలువరి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు ఆచార్యులు నారిశెట్టి వెంకటకృష్ణారావు, మొవ్వా సత్యనారాయణ, బొల్లిముంత కృష్ణ, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తన్నీరు శివశంకర్ వి.వెంకట్, భీమేశ్వరప్రసాద్‌లు పర్యవేక్షించారు.

'ఐశ్వర్య డెంటల్ హాస్పిటల్'లో తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఐశ్వర్య డెంటల్ హాస్పిటల్ నందు అన్ని రకాల దంత సమస్యలకు అధునాతన వైద్య పరికరాలతో.. అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని హాస్పిటల్ చీఫ్ డెంటల్ సర్జన్, అండ్ ఫౌండర్ డాక్టర్ ఐశ్వర్య తెలిపారు. ఫుల్‌మౌత్ రీ-హాబ్లిటేషన్, డెంటల్ ఇంప్లాంట్స్, ఇన్విజలైన్ అలైనర్స్, స్మైల్ డిజైనింగ్, రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, టీత్ వైటెనింగ్, లేజర్ సర్జరీ, చైల్డ్ కేర్ వంటి అధునాతన దంత వైద్య సేవలు ఈ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక కొరిటెపాడు, సాయిబాబా రోడ్, ఎంజీ హౌస్ ఎదురుగా గల ఐశ్వర్య డెంటల్ క్లీనిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు హాస్పిటల్ నందు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐశ్వర్య డెంటల్ క్లీనిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభించిన అనతి కాలంలోనే నగర ప్రజల మన్ననలు పొందడం ఆనందదాయకమ న్నారు. గుంటూరు నగరంతో పాటు పరిసర ప్రాంతాలలో విరివిగా ఉచిత వైద్య శిబి రాలు నిర్వహించి వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అందమైన చిరునవ్వు కోసం ఎంతో కృషి చేసిన తమపై సమ్మకం ఉంచి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఖచ్చితమైన, మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, మొదటి వార్షికోత్సవం సందర్భంగా డిశంబర్ 8, 9, 10 తేదీలలో ఒ.పి సేవలు ఉచితమని పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ ఐశ్వర్య

ప్రజల హృదయాలను గెలుచుకున్న పెమ్మసాని: హరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాతృ భూమికి తన వంతు సేవ చేయాలని ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన అతి తక్కువ సమయంలోనే కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఆదర్శవంతమైన పాలనాస్ఫూర్తితో సమర్థవంతమైన నాయకుడిగా పెమ్మసాని చంద్రశేఖర్ వినుతికెక్కారని కొనియాడారు. రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యుల పనితీరుపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సర్వేయర్ ప్రవీణ్ ప్రఫుల్ల ఆధ్వర్యంలో రైజ్ సంస్థ జరిపిన సర్వేలో పెమ్మసాని చంద్రశేఖర్ ఉత్తమ ఎంపీగా మొదటి స్థానాన్ని పొందిన సందర్భంగా ఆదివారం శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సర్వేకు ప్రమాణికంగా తీసుకున్న నియోజకవర్గం పర్యటనలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, అభివృద్ధి, డిజిటల్, సోషల్ మీడియా స్పందన, పార్లమెంట్‌లో చర్చలు ఇలా ప్రతీ అంశంలో పెమ్మసాని చంద్రశేఖర్ మెరుగైన పనితీరుని కనపరిచారని పేర్కొన్నారు. ఎంతటి ఉన్నతస్థాయిలో ఉన్నా ఇసుమంతైనా గర్వం లేకుండా సామాన్యులతో కలిసిపోతూ లక్షలాది మంది ప్రజల మనసుకు దగ్గరగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పార్లమెంట్‌కు రావటం ప్రజల అదృష్టమని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన క్షణం నుంచి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెమ్మసాని నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గతంలో ఏ పార్లమెంట్ సభ్యుడు చేయని విధంగా పరిపాలనలో ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారుతీ కిషోర్, శ్రావణ కుమారి, రామిశెట్టి ధరణి, సరోజినీ, మోహబుబ్ బాషా, బందారు రవీంద్ర, ఉదయ్, యర్రభాష, రాజశేఖర్, అప్పిశెట్టి రంగ, సుభాని, గౌస్, బాలకృష్ణ, పవన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీవనశైలిలో మార్పుల వల్లే జీర్ణవ్యవస్థకు అడ్డంకులు

గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగూర్ బాషా



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక జీవనశైలిలో వస్తున్న మార్పుల వల్లనే జీర్ణ వ్యవస్థకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటారాలజిస్ట్, గుంటూరు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'లివర్, జీర్ణకోశ వ్యాధులపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో జీర్ణ వ్యవస్థ చాలా ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీర్ణ కోశంలో ఏదైనా ఇబ్బందులు తలెత్తితే ప్రస్తుత ఆధునిక కాలంలో అధునాతన ఔషధాలు. చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఎండోస్కోపీ పరీక్ష ద్వారా పొట్టలో అల్సర్, ఇన్ఫెక్షన్స్, గ్యాస్, క్యాన్సర్ సమస్యలను గుర్తించి సరైన సమయంలో వైద్యం తీసుకున్నట్లయితే సమస్య పెద్దది కాకుండా చేయవచ్చన్నారు. సాధారణంగా తేపులు, కడుపుబ్బరం, అపాన వాయువులు ఎక్కువగా రావడం, ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు కనిపించినపుడు గ్యాస్ ట్రబుల్ లక్షణాలుగా గుర్తించి వెంటనే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ను సంప్రదించాలని కోరారు. ఎడమ వైపు ఛాతిలో నొప్పి, చేయి జాలు, మెడ, దవడల జాలు లాంటి లక్షణాలు కనబడితే వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు. తినే ఆహారం వల్ల కూడా మలబద్ధక సమస్య తలెత్తుతుందని, సరిపడా నీరు తాగుతూ.. ఆహారంలో పీచు పద ర్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. పొట్టలో ఎటువంటి ఇబ్బందులునైనా పసి కట్టే విధంగా 'ఎండోస్కోపీ, అల్ట్రా సోనిగ్రఫీ'అనే పరీక్ష అందుబాటులోకి వచ్చిందన్నారు. లివర్‌లో కొవ్వు ఎక్కువగా చేరడం వలన ఫ్యాటీ లివర్ సమస్య తలెత్తుతుందని, లివర్ దెబ్బ తింటే దెబ్బతిన్న భాగం వరకు తీసివేయవచ్చని, మరలా పునరుత్పత్తి అయ్యే లక్షణం లివర్‌కు ఉంటుందని తెలిపారు. సభ్యులు లేవనెత్తిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సభకు టీవీ సాయి రాం కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించగా.. రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు కె.చంద్రశేఖరరావు, విశ్రాంత ప్రిన్సిపల్ ముప్పాళ్ళ ప్రసాదరావులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అత్యంత అవసరం: అంబటి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలకు నేడు ఉచిత విద్య, వైద్యం అత్యంత అవసరమని మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక పాతగుంటూరు యాదవ హైస్కూల్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఏలికా సీతారావమ్మ సంక్షేమ సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ ఏలికా శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో..అమృత హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీమంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, నగర వైసీపీ అధ్యక్షురాలు నూరి ఫాతిమా, తాడికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డైమండ్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ నిమ్మకాల రాజ నారాయణలు ఆదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా అమృత హాస్పిటల్ వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ, గుండెకు ఎకో పరీక్ష, బీఎండీ, న్యూరోపతి పరీక్ష, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్/ఎక్సరే, లంగ్‌కి సంబంధించిన పీఎఫ్‌టీ టెస్టులు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు. లేళ్ల అప్పిరెడ్డి, నూరి ఫాతిమా ఏలికా సీతారామమ్మ సంక్షేమ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసిన సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ ఏలికా శ్రీకాంత్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్.గులాం రసూల్, పలువురు వైసీపీ నాయకులు కమిటీ సభ్యులు జమ్ముల దుర్గ ప్రసాద్, సోమవరపు మిధున గణేష్, మొగిలి ప్రసాద్, భూపతి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సైడ్ ఎఫెక్ట్ లేని వైద్యం 'ఆయుర్వేదం': డాక్టర్ కొండా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా గోరంట్ల ఇన్నర్ రింగ్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆ హాస్పిటల్ అధినేత, ఆయుర్వేద అండ్ కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా నాడీ పరీక్ష, బీపీ పరీక్ష చేసి కీళ్ళ నొప్పులు, డిస్క్ సమస్యలు, సయాటికా, పక్షవాతం, మోకాళ్ళ అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మ సంబంధమైన వ్యాధులు, సోరియాసిస్, ఫైల్స్, వెన్నుపూస సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి సుమారు 100 మందికి లక్ష విలువ గల మందులు ఉచితంగా అందజేశారు. భాష్యం స్కూల్ డీన్ హరిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయుర్వేద గొప్పతనం, దాని వలన కలిగే ఉపయోగాలు తెలియజేశారు. డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సైడ్ ఎఫెక్ట్ లేని వైద్యం ఆయుర్వేదం అన్నారు. హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ మోనిక, డాక్టర్ భవానీ, డాక్టర్ లోకేష్, మేనేజర్ మల్లేశ్వరి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా బాలల గ్రంథాలయానికి కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర-తెనాలి : కొత్తపేట లోని మహిళా బాలల గ్రంథాల యానికి బెంగళూరుకు చెందిన డెల్ కంపెనీ సహకారంతో "శిక్షణ ఫౌండేషన్" వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రెండు కంప్యూటర్లు ఒక టివి స్మార్ట్‌ఫోన్ వైఫై కనెక్షన్లను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి బుచ్చిబాబు మాట్లాడుతూ ఈ కంప్యూటర్ల వల్ల కేజీ నుంచి పీజీ విద్యార్థుల వరకు డ్వాక్రా మహిళలకు రైతులకు ఉన్నత విద్యావంతులకు విదేశీయానం చేయాలనుకుంటున్న వారి కోసం ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కడియాల సుజాత, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పసుపులేటి చిరంజీవి, సామాజిక కార్యకర్త తన్నీరు శివశంకర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివరించడం జరిగింది.

మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణమే మన 'సంకల్పం': వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, అటువంటి యువ శక్తిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా దాయాది దేశాలు ఈ మాదక ద్రవ్య మహమ్మారిని ఉసిగొల్పుతున్నాయని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. 'ఫిట్ ఇండియా' కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణమే 'సంకల్పం'గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి 'డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో (ఈగల్)' అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గుంటూరు నగర వీధుల్లో ఒక ప్రవాహంలా సాగిన ఈ సైకిల్ ర్యాలీ ప్రజలందరికీ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ఒక మేల్కొల్పులా సాగింది. పెద్దఎత్తున విద్యార్థులు, ప్రజలు, సైక్లిస్టులు, పోలీసులు సుమారు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొనగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఐజీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఫిట్‌గా ఉండాలంటే సైకిల్ త్రొక్కాలని పిలుపునిచ్చారన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, మీ జీవితాలను చిత్తు చేస్తాయని చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని, డయల్ 112 నంబర్‌కి గాని, పోలీసుల దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.